**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ వారి కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది :15-10-2018.**

# కార్లు దొంగతనాలకు పాల్పడే ఐదుగురు నిందితుల అరెస్ట్

***వారి వద్ద నుండి ఎనిమిది కేసులలో రూ.20 లక్షల విలువైన చోరీ సొత్తు స్వాధీనం***

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించి దొంగతనాల నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు అంతర్‌జిల్లా, అంతర్ రాష్ట్ర నేరస్థులు, పాత నేరస్థులు, జైలు నుండి విడుదలైన నేరస్థులు, అనుమానాస్పద వ్యక్తులు మరియు బైకులు, కార్లు దొంగతనాలకు పాల్పడే నేరస్థులపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.15.10.2018న మాచవరం క్రైమ్ పోలీసులకు అందిన సమాచారం మేరకు ఇ.ఎస్.ఐ హాస్పటల్ సమీపంలో కారులో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది.

విచారణలో వీరు ఐదుగురూ విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలోని మాచవరం, సత్యన్నారాయణపురం, కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌లలో మరియు పశ్చమగోదావరి ఏలూరు ఇళ్ళముందు పార్కచేసిన కార్లను మారుతాళాలను ఉపయోగించి దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడి అయినది.

వీరు ఐదుగురిలో నలుగురు పశ్చమగోదావరికి చెందిన వారు ఒక వ్యక్తి విజయవాడకు చెందిన వారు పితాని సాయిరామ్ అలియాస్ సాయి(23), విజయవాడ, పాయకాపురానికి చెందిన వాడు సానికొమ్ము శ్రీనివాస రెడ్డి అలియాస్ రెడ్డి(32), పశ్చమగోదావరి ఆకుల సాయిమణితేజా అలియాస్ పండు(20), పశ్చమగోదావరి జిల్లా ఒడిగంటి శ్రీను అలియాస్ శ్రీనివాసు(19), పశ్చమగోదావరి జిల్లా, ఏలూరుకు చెందిన పితాని శివరాజ్(45)కు చెందినవారు. వీరు ఐదుగురిలో ప్రధాన నిందితుడైన పితాని సాయిరామ్ తన తండ్రి అయిన పితాని శివరాజ్ తన బావ అయిన సానికొమ్ము శ్రీనివాస రెడ్డి మరియు తన స్నేహితులైన సాయిమణితేజా, ఒడిగంటి శ్రీనుల సహాయంతో కార్లను దొంగతనం చేయడం జరిగింది. తేలికగా డబ్బులు సంపాదించాలనే క్రమంలో ప్రధాన నిందితుడైన పితాని సాయిరామ్ మిగిలిన నలుగురితో కలసి కార్లను దొంగతనం చేయాలని నిర్ణయించుకుని. ఈ క్రమంలో వీరు ఐదుగురూ కలసి విజయవాడలో ఏడు మరియు పశ్చమగోదావరి జిల్లాలో ఒకటి మొత్తం-8 కార్లను దొంగతనం చేసినారు.

ఈ నేపథ్యంలో మాచవరం క్రైమ్ పోలీసులకు అందిన సమాచారం మేరకు మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇ.ఎస్.ఐ హాస్పటల్ సమీపంలో కారులో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి రూ.20 లక్షల విలువైన ఎనిమిది కేసులలో చోరీసొత్తు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

-- xx --